# అభినవ లోచనం

(సాహిత్య వ్యాస సంకలనం)

రచన:

**డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం**

రీడర్, తెలుగుశాఖ

హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం, హైదరాబాదు

ప్రచురణ:

రిజిస్టర్ నెం. 1/64

## యువభారతి

సాహితీ సాంస్కృతిక సంస్థ

5 కింగ్స్‌వే, సికిందరాబాదు – 3

**ABHINAVA LOCHANAM**
*Critical apprecition of some modern Telugu Poets*
**By Dr. G.V. Subrahmanyam**

© Yuvabharathi, Secunderabad - 500 003.

యువభారతి ప్రచురణ : 89

ప్రథమ ముద్రణ : దుందుభి సంక్రాంతి – 14–1–1983

ప్రతులు : 1,200

ముఖచిత్ర రచన : శ్రీ శీలా వీర్రాజు

ముద్రణ :

నాగార్జున ప్రింటింగ్ వర్క్సు, హైదరాబాదు

ముఖచిత్ర ముద్రణ :

బాలాజీ ఆర్ట్ ప్రింటర్స్, చిక్కడపల్లి, హైదరాబాద్

ప్రతులకు :

యువభారతి,

5 కింగ్స్ వే, సికిందరాబాద్ – 500003

లేదా

యువభారతి కార్యాలయం,

ఆంధ్ర సారస్వత పరిషత్ భవనము,

తిలక్‌రోడ్, హైదరాబాద్ – 500 001

వెల : రు. 16.00

# యువభారతి పరిచయం

మనిషిలో అంతర్లీనంగా నిక్షిప్తంగా ఉన్న ప్రతిభా పరిమళాలు పరివ్యాప్తం కాగలిగినప్పుడే అతని సృజనాత్మక శక్తికి సార్థకం చేకూరుతుంది. సమాజంలో సౌందర్యం, సౌజన్యం పెంపొందటానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది. పరస్పరావగాహనం జరుగుతుంది. నిర్మాణాత్మక దృక్పథాలకు ప్రాచుర్యం లభిస్తుంది. సమైక్య భావాలు కుదురుకుంటాయి.

యువభారతి గడచిన పందొమ్మిదేళ్ళుగా సమాజంలో సామరస్యాన్ని పెంపొందించేందుకు సాహిత్యంకంటె ఇతరమైన సాత్విక సాధనం లేదనే విశ్వాసంతో ఇతోధిక కార్యక్రమాలు రూపొందించి కృషి చేస్తున్నది. సాధ్యమైనంత తక్కువ వెలకు వీలైనంత ఎక్కువ మందికి ఉత్తమ సాహిత్యాన్ని అందజేస్తే సాహిత్యంపట్ల ప్రజానీకానికి అనురక్తి పెరుగుతుందనే నమ్మకంతో ప్రచురణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంతవరకు 88 పుస్తకాలను ప్రచురించి మూడు లక్షల ప్రతులకు పైగా సాధ్యమైనంత తక్కువ వెలకు తెలుగు పాఠకులకు అందించ ప్రయత్నించింది.

భారతదేశంలో ఎక్కడున్నా సరే యువభారతి నిర్వహిస్తున్న సాహిత్యోద్యమంలో పాలు పంచుకునేందుకు ప్రారంభింపబడిన సాహితీమిత్ర పథకంలో 7,800 మంది సహృదయులు చేరి ప్రణాళికను విజయవంతం చేసినారు. యువభారతి భవిష్యన్నిర్మాణంలో సహకరించేందుకు ఆరంభింపబడిన సభ్యత్వ పథకాలలో భారతీమిత్రులుగా 775 మంది, భారతీభూషణులుగా 100 మంది చేరారు.

ఉదుతాభక్తితో మేము చేస్తున్న భాషాసేవకు అండదండలుగా నిలిచారు ప్రజలు. వారి సౌహార్దం, భాషాప్రియత్వం ఇవే మా పెట్టుబడి. మా తపస్సు ఫలించి తెలుగుదేశంలో అధ్యయనశీలత, సౌజన్యం పెంపొందాలని ఆకాంక్షిస్తున్నాము.

సహృదయుల సహకారాన్ని అర్థిస్తూ–

హైదరాబాదు, ఇరివెంటి కృష్ణమూర్తి,

జనవరి 14, 1983 అధ్యక్షుడు, యువభారతి.

# మా మాట

కవిత, కథ, నవల, నాటకం వంటి సృజనాత్మక సాహిత్య ప్రక్రియల అధ్యయన పరిధిని విస్తృతపరచడంలోను, సాహిత్యంపట్ల సదవగాహనను పెంపొందించడంలోను, సాహిత్యానికి సంబంధించిన ఉత్తమమైన విలువలను కాపాడుకొనడంలోను, విమర్శసాహితికి విశేష ప్రాధాన్యమున్న సంగతి విజ్ఞులెల్లరు ఎరిగినదే! విప్పి చెప్పే విమర్శకుడు లేనిదే, కప్పిచెప్పే ఆంతర్యం సహృదయులకు అవగతం కాదు.

ఇప్పుడు మేము మీ కందిస్తున్న 'అభినవలోచనం' ఎనిమిది సాహిత్య విమర్శాత్మక వ్యాసాల సంకలనం, పాతకొత్త సాహిత్యాల పరామర్శ, నిన్నటికి నేటి కవుల ప్రతిభాసామర్థ్యాలు, ఈ వ్యాసాలలో డా॥ జి.వి.సుబ్రహ్మణ్యంగారు వినూత్నమైన ధోరణిలో, సుందరమైన భాషలో వివరించినారు. కొత్తపాతలమైపూతలకు అతీతమైన సాహిత్యాన్ని 'అభినవలోచనం'లో చూడగలగడమే సజీవమైన సాహిత్య విమర్శ అనిపించుకుంటుంది. శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఈ పట్టున ఈ వ్యాసాలతో కృతకృత్యులైనారని ఈ వ్యాసాలు చదివినవారందరూ అంగీకరిస్తారు.

డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు కవులు,విమర్శకులు, వక్తలు, నాటకకర్తలు, ఉన్నత ప్రమాణాలందుకున్న అధ్యాపకులు, సాహిత్యపరిశోధకులు, మా యువభారతి ప్రచురణకర్తలు, ప్రధాన సంపాదకులు. మేము ప్రచురిస్తున్న త్రైమాస సాహిత్య సంచిక 'నందిని'కి సంపాదకులు. మా సంస్థకు గౌరవ సభ్యులు. మాకు అన్ని వేళల్లోనూ చేదోడువాదోడుగా ఉంటూ మేము నిర్వహిస్తున్న సాహిత్యోద్యమానికి బాసటగా నిలచిన సహృదయులు. ఈ వ్యాస సంకలనాన్ని ప్రచురించుకునే అవకాశాన్ని మాకు కలిగించిన శ్రీ సుబ్రహ్మణ్యంగారి ఔదర్యానికి, సాహిత్యాభిమానానికీ మా కృతజ్ఞతాభివందన పరంపరలు.

హైదరాబాద్– 500 001 — డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి,

14–1–1983 — అధ్యక్షుడు, యువభారతి.

సవ్యాంధ్ర సాహిత్య యుగ కర్తలు

మాధురీ దర్శన ప్రవక్తలు

ఆచార్య

# శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారికి

భక్తితో

**అంకితం**

తెలుఁగు కవితకు అభినవ దీప్తి నొసఁగి
క్రొత్త పుంతలు చూపిన కోవిదుండు
అమలినంబైన శృంగారదామ మల్లి
ఆంధ్రభారతి కిచ్చిన అర్చకుండు.

రమ్య రుచిరార్థ రమణీయ రాగరక్తి
స్నేహ వత్సల భావార్థ స్నిగ్ధవృత్తి
ప్రణయ సూక్తికి మాతృత్వ భక్తి శక్తి
సరస సాహిత్య మూర్తికి సామగీతి.

ప్రకృతి సౌందర్య దర్శన పథములందు
నవ్య పదబంధ నిర్మాణ నాట్యరీతి
తెలుగు కవులకు నేర్పిన దేవగురుఁడు
రూపనవనీతమునకు సరోజభవుఁడు.

మాధురీ దర్శనం బొక మధుర ఫణితి
లలిల తత్త్వార్థ బోధకు లక్ష్యభూమి
పద్యమయమైన లక్షణ పాఠమునకు
విద్య నేర్పిన కల్పక వేదతరవు.

అతఁడు పల్కిన కావ్యము లాగమములు
అతఁడు పాడిన గేయము లాంధ్రజాతి
నిదుర మేల్కొల్పు ప్రాభాత నిగమరాజి
సూక్తి నభినవ నన్నయ సూరి యతఁడు.

అతఁడు యుగకర్త; ఆచార్యు; డాంధ్రవాణి
కభినవాదర్శ మార్గ విద్యాప్రదాత;
అతని కర్పింతు నీ గ్రంథ మంజలించి
అభినవాలోక మతనికి అర్హమగుట.

# తొలిపలుకు

సాహిత్యజీవితంలో కొన్ని సన్నివేశాలు మధురస్మృతులను కలిగిస్తుంటాయి. అలాంటివి సాహిత్య వ్యవసాయంలో కొన్ని ఉన్నాయి. వాటికీ ఈ వ్యాస సంకలనంలోని వ్యాసాలకూ అటువంటి ఒక అనుబంధం ఉంది. నవోదయ లహరి (యువభారతి ప్రచురణ) లో ప్రకటింపబడిన 'రాయప్రోలు సుబ్బారావు' గారి మీది వ్యాసం ఆ మహాకవి వినటం, 'కవిహృదయాన్ని ఆవిష్కరించిన వ్యాసం విన్నా' నని సంతోషపడటం, నన్నాశీర్వదిస్తూ లేఖ వ్రాయటం నే నెన్నడూ మరువలేను. ఈ గ్రంథాన్ని ఆ స్మృతికి చిహ్నంగా వారికి అంకితం చేస్తున్నాను.

డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలోనే కాక సాహిత్యరంగంలో కూడా భీష్మాచార్యుని వంటివారు. వారు రవీంద్రకవీంద్రుల కృతులను తెలుగుచేసి గురుభక్తిని, సాహిత్యానురక్తిని ప్రకటించుకొన్నారు. వారెప్పుడో రచించిన 'ఊర్వశి' 'కాళిదాసు' కావ్యాలను 1979లో పునర్ముద్రిస్తూ ఆ రెండు కావ్యాలకూ పీఠికలు వ్రాయుమని నన్ను కోరటం ఒక గొప్ప అదృష్టం. 'లాస్యకింకిణి', 'భావసౌరభం' ఆ రెండు కావ్యాలకు పీఠికలుగా ప్రకటింపబడినాయి. రవీంద్ర సాహిత్యారాధనంలో పాలు పంచుకొనే అవకాశం దొరకటం మరొక మధురస్మృతి.

యువభారతివారు ప్రచురించిన 'విశ్వనాథకవితా వైభవా'నికి పీఠిక వ్రాయుటం, రామాయణ కల్పవృక్షంమీద ఉపన్యసించటం, విమర్శక చక్రవర్తిగా విశ్వనాథ వైశిష్ట్యాన్ని నిరూపించటం నా కబ్బిన మరొక అదృష్టం. విశ్వనాథ విమర్శ వ్యక్తిత్వ చిత్రణంలో కొత్తచూపు కనపడుతుంది. 'నన్నయగారి ప్రసన్న కలితార్థ యుక్తి' గ్రంథాన్ని చదివి, నా విద్యార్థి దశలో విమర్శను వ్రాయాలని సంకల్పించుకొన్నాను. ఇలా తొలివెలుగు చూపిన తెలుగుకవికి ఇచ్చిన అక్షర నీరాజనాలు ఇందులోని రెండు వ్యాసాలు.

మధునాపంతులవారికి నేనంటే ఎందుకో అవ్యాజమైన వాత్సల్యం. ఆంధ్ర పురాణ

స్వర్ణోత్సవంలో పాల్గొన్నాను. నాటి నా ఉపన్యాసం విని ఆ మహాకవి నన్ను ప్రశంసిస్తూ ఆశీర్వదించారు. వారి కవితామూర్తికి వాఙ్మయోపాయనం 'ఆంధ్రపురాణము' వ్యాసం.

ప్రతి వ్యాసంలోనూ ఏదో క్రొత్తచూపుతో అనుశీలించిన వైఖరి ఉంది. దాన్ని ధ్వనింపచేసేది 'అభినవలోచనం' అనేపేరు. అభినవగుప్తుని మీది భక్తికి కూడా చిహ్నం. 'యువభారతి' నాకొక స్నేహచిహ్నం. ఈ గ్రంథాన్ని ప్రచురిస్తున్న యువభారతికి కృతజ్ఞతలు.

14–1–1983 జి.వి. సుబ్రహ్మణ్యం

# విషయానుక్రమణిక


| | | |
|---|---|---|
| 1. | రాయప్రోలు సుబ్బారావు | 1 |
| 2. | లాస్యకింకిణి | 42 |
| 3. | భావ సౌరభం | 63 |
| 4. | విశ్వనాథ – కల్పవృక్షం | 72 |
| 5. | విమర్శక చక్రవర్తి విశ్వనాథ | 119 |
| 6. | రాయప్రోలువారి మాధురీ దర్శనం | 137 |
| 7. | ఆంధ్రపురాణము | 155 |
| 8. | కవితాధ్యయనం | 182 |